# శ్రీ ఆంజనేయ వైభవం

వేమూరి వేంకటేశ్వర శర్మ

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | శ్రీ ఆంజనేయ వైభవం | 19 |
| 2. | ఆంజనేయుడి జననం | 19 |
| 3. | ఆంజనేయుడి అద్భుత బాల్యక్రీడ | 28 |
| 4. | ఆంజనేయుడికి దేవతల వరాలు | 34 |
| 5. | ఆంజనేయుడికి ఋషుల శాపం | 41 |
| 6. | ఆంజనేయుడి విద్యాభ్యాసం | 44 |
| 7. | సువర్చలతో ఆంజనేయుడి వివాహం | 49 |
| 8. | రామసుగ్రీవుల సంధానం | 53 |
| 9. | రామ ముద్రికతో ఆంజనేయుడి పయనం | 64 |
| 10. | వానరుల నిర్వేదం – ఆంజనేయుడి ప్రబోధం | 68 |
| 11. | సాగరతీరంలో వానరులు – ఆంజనేయుడే శరణ్యం | 79 |
| 12. | మహేంద్రపర్వతం మీద మహాకపి | 86 |
| 13. | ఆకాశంలో ఆంజనేయుడు | 93 |
| 14. | మైనాకుడి ఆతిథ్యం – మహాకపి మందహాసం | 96 |
| 15. | నాగమాతకు నమస్కారం | 101 |
| 16. | సింహికాసంహారం | 105 |
| 17. | ఆలోచనాతరంగాలలో ఆంజనేయుడు | 107 |
| 18. | లంకిణీభంజనం | 117 |
| 19. | అంతపురంలో అన్వేషణ | 122 |
| 20. | మళ్లీ ఆలోచనలో ఆంజనేయుడు | 130 |
| 21. | అశోకవనంలో అన్వేషణ | 136 |
| 22. | రామకథాగానం | 145 |
| 23. | సంశయ నివృత్తి | 151 |
| 24. | ఫలించిన దౌత్యం | 159 |
| 25. | మొగ్గ తొడిగిన ఆశ | 165 |
| 26. | రాక్షససంహారం | 168 |
| 27. | ఇంద్రజిత్తుతో యుద్ధం | 179 |
| 28. | రావణ సభలో ఆంజనేయుడి ప్రబోధం | 182 |
| 29. | లంకాదహనం | 189 |
| 30. | ఆంజనేయుడి తిరుగుప్రయాణం | 201 |
| 31. | మిత్రులతో ఆంజనేయుడి సమావేశం | 207 |
| 32. | గాఢాలింగనం | 211 |

| | | |
|---|---|---|
| 33. | ఆంజనేయుడి బుద్ధిసూక్ష్మత | 214 |
| 34. | జంబుమాలి వధ | 220 |
| 35. | ధూమ్రాక్ష వధ | 222 |
| 36. | అకంపన వధ | 225 |
| 37. | రావణ పరాభవం | 227 |
| 38. | రావణపుత్రుల వధ | 233 |
| 39. | వానర సంజీవనం | 235 |
| 40. | నికుంభుడి వధ | 239 |
| 41. | ఇంద్రజిత్తు మాయాజాలం | 241 |
| 42. | ఇంద్రజిత్తుతో భీకరయుద్ధం – లక్ష్మణ విజయం | 246 |
| 43. | రామ రావణ యుద్ధం | 252 |
| 44. | శ్రీరామ విజయం | 257 |
| 45. | సీత సన్నిధిలో ఆంజనేయుడు | 259 |
| 46. | అగ్నిపరీక్ష | 265 |
| 47. | నందిగ్రామంలో ఆంజనేయుడు | 270 |
| 48. | నందిగ్రామంలో సందడి | 274 |
| 49. | శ్రీరామపట్టాభిషేకం | 278 |
| 50. | ఆంజనేయుడికి వరప్రదానం | 282 |
| 51. | శ్రీరాముడి మహాప్రస్థానం | 287 |
| 52. | మైరావణ వధ | 292 |
| 53. | శతకంఠ వధ | 310 |
| 54. | త్రిశూలరోమ వధ | 316 |
| 55. | రక్తరోమ వధ | 322 |
| 56. | గరుడ గర్వాపహరణం | 326 |
| 57. | అర్జున గర్వాపహరణం | 336 |
| 58. | భీమసేన గర్వాపహరణం | 342 |
| 59. | సామ్రాజ్య ప్రదాత | 348 |
| 60. | భక్త కల్పద్రుమం | 350 |
| 61. | సర్వ సంపత్ ప్రదాత | 356 |
| 62. | గురువే దైవం | 366 |
| 63. | భక్తులపాలిట పెన్నిధి | 369 |
| 64. | భక్తరక్షకుడు | 374 |
| 65. | భక్తార్తిహరుడు | 377 |
| 66. | ఆజ్యభాండాన్ని అందించిన ఆంజనేయుడు | 382 |
| 67. | నావను మోసిన ఆంజనేయుడు | 386 |
| 68. | హనుమత్పురం | 389 |
| 69. | స్వప్నసాక్షాత్కారం | 395 |
| 70. | భవిష్యత్ బ్రహ్మ | 398 |
| 71. | ఆంజనేయుడి దినచర్య | 404 |

# శ్రీ ఆంజనేయ వైభవం

## ఆంజనేయుడి జననం

ఒకప్పుడు రాక్షసబాధితులైన దేవతలు, బ్రహ్మరుద్రాదులను వెంటబెట్టుకుని నరనారాయణులు తపస్సుచేసే బదరికాశ్రమానికి వెళ్లి, నారాయణమునికి నమస్కరించి – ''నారాయణ దేవా! రాక్షసులు పెట్టే బాధలు భరించలేకుండా ఉన్నాం. వారిని వధించే ఉపాయం గురించి ఆలోచించండి'' అని ప్రార్థించారు.

నారాయణుడు వారికి అభయప్రదానం చేసి, బ్రహ్మరుద్రేంద్రాది దేవతల తేజస్సులను గ్రహించి, ఆ తేజస్సులలో తన తేజస్సును కూడా చేర్చి, ఒక ముద్దగా చేసి శంకరుడికిచ్చాడు. సర్వదేవతాత్మకమయిన ఆ మహాతేజస్సును శంకరుడు తనలో నిక్షిప్తం చేసుకున్నాడు. అనంతరం దేవతలు తమ తమ లోకాలకు వెళ్లిపోయారు.

భవిష్యత్తులో జరగబోయే కార్యాన్ని గుర్తించి, మహాదేవుడు పార్వతీ సహితుడై ప్రపంచమంతా విహరించి, చివరికి శ్రీవేంకటేశ్వర స్వామి కొలువుండే వేంకటాచలాన్ని చేరుకున్నాడు. అక్కడ వనాలలో సంచరిస్తూ, సరస్సులలో క్రీడిస్తూ ఆ ఆదిదంపతులు, సనాతనులు, ప్రకృతిపురుషులు అయిన పార్వతీపరమేశ్వరులు శృంగారకేళీవిలాసంలో కాలం గడుపుతూ ఉండగా, ఒకనాడు రతిక్రీడామగ్నమైన ఒక వానరమిథునాన్ని చూసింది పార్వతి. అప్పుడు ఆమె మనస్సులో ఆ విధంగా క్రీడించాలనే కోరిక కలిగింది. ఆమె అభిమతాన్ని గ్రహించాడు శంకరుడు. అనంతరం భార్యాభర్తలిద్దరూ వానరరూపాలు ధరించి, వెయ్యి సంవత్సరాలపాటు రతికేళిలో మునిగిపోయారు. ఆ సమయంలో శంకరుడు తనలో నిక్షిప్తం చేసుకున్న మహా తేజస్సును పార్వతీగర్భంలోకి ప్రవేశపెట్టాడు. ఆ తేజం ఎంత శక్తిమంతమైనదంటే, దానిని పార్వతి కూడా భరించలేక అగ్నిదేవుడికి ఇచ్చింది. ఆయన కూడా ఆ తేజాన్ని భరించలేక వాయుదేవుడికి సమర్పించాడు.

ఇలా ఉండగా – కేసరి అనే వానరుడి భార్య అంజనాదేవి పుత్రవాంఛతో వాయుదేవుణ్ణి గురించి ఆహారం కూడా స్వీకరించకుండా, తీవ్రంగా తపస్సు చేస్తోంది.

ఆమె కఠోరదీక్షకు సంతోషించి వాయుదేవుడు ఆమెకు ప్రతిరోజూ ఒక పండును ప్రసాదించేవాడట. అదే విధంగా తాను అగ్ని నుంచి స్వీకరించిన తేజఃపుంజాన్ని ఒకరోజున ఆమెకిచ్చాడు. ఆమె దానిని ఫలంగా భావించి భుజించింది. దాని ఫలితంగా అనతికాలంలోనే ఆమెలో గర్భచిహ్నాలు గోచరించాయి. తన పాతివ్రత్యానికి భంగం ఎలా కలిగిందో అర్థంకాక ఆమె కంగారుపడింది. భయం, ఆందోళన ఆమెను ఆవేశించాయి.

ఆ సమయంలో – ''అంజనా! నువ్వేమీ తప్పు చెయ్యలేదు. భయపడవద్దు. దైవానుగ్రహంవల్ల నీ కడుపున ఒక మహావ్యక్తి జన్మిస్తాడు'' అని చెప్పి, ఆకాశవాణి ఆమెను ఓదార్చింది.

కొంతకాలం గడిచింది. వైశాఖ బహుళ దశమి వచ్చింది. చంద్రుడు పూర్వాభాద్రానక్షత్రయుక్తుడై కుంభరాశిలో ఉన్నాడు. ఆ రోజు శనివారం. ఆ నాటి మధ్యాహ్నసమయంలో, వైధృతీయోగంలో, కర్కాటకలగ్నంలో మహాబలుడు, మహాశక్తియుతుడు, విష్ణుభక్తిపరాయణుడు అయిన ఒక పుత్రుణ్ణి అంజనాదేవి ప్రసవించింది. అంజనాదేవికి జన్మించినందువల్ల ఆ బాలుడు ఆంజనేయుడయ్యాడు.

వానరాకారంలో జన్మించిన ఆ బాలుడు మేరుపర్వతంతో సమానంగా ఉన్నాడు. ఆయన పాదాలలో ధ్వజం, వజ్రం, అంకుశం, ఛత్రం, పద్మం ఇత్యాది రేఖలున్నాయి. దీర్ఘమైన కాయంతో, దీర్ఘమైన హనువులతో (దవడలు), కౌపీన కటిసూత్రాలతో, స్వర్ణయజ్ఞోపవీతంతో, కిరీటంతో, మణినూపురాలతో, బంగారు భుజకీర్తులతో సర్వలక్షణసంపన్నుడై ఆ బాలుడు ఉదయించగానే, దేవతలు పుష్పవృష్టి కురిపించారు. దేవదుందుభులు నినదించాయి. గంధర్వులు నృత్యం చేశారు. సిద్ధులు, చారణులు స్తోత్రాలు చేశారు. వాయువు మందమందంగా వీచింది. నదులు నిర్మలోదకంతో నిండిపోయాయి. వనాలలో పుష్పసుగంధం వ్యాపించింది. పూల తేనెలు ప్రవహించాయి. ఎక్కడ చూసినా ఆనందం వెల్లివిరిసింది. (పరాశర సంహిత – 6వ పటలం).

మరో కల్పానికి సంబంధించిన ఆంజనేయ జనన వృత్తాంతాన్ని కూడా, పరాశర సంహిత 82వ పటలంలో ఇలా వివరించింది.

పూర్వం 'రాథంతర' మనే కల్పంలో (కల్పమంటే సహస్ర చతుర్యుగాల కాలం) సర్వశాస్త్రార్థతత్త్వజ్ఞుడు, వేదవేదాంగ పారంగతుడు అయిన కశ్యపుడనే